REGD. NO. 40A　　విడి ప్రతి 0-2-0　　27-7-56 శుక్రవారం

# జమీన్ రైతు

సంపుటి 28 § మేనేజింగుఎడిటర్ : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి § సంచిక 30

# అన్నిటా ప్రత్యేకతలైతే యిక ఏకీకరణ ఏమిటి ?

## విశాలాంధ్ర నిర్మాణ కార్యకలాపాలు : తెలంగాణా ధోరణి

### రక్షణల పేరుతో ప్రాంతీయసంఘంద్వారా స్వయంపాలనాధికారాన్ని పొందుతున్న వీరు, రాష్ట్రకాంగ్రెస్‌లో రక్షణలు సంపాదించుకోలేరా?

## హైదరాబాద్‌లో సంజీవ రెడ్డిగారివర్గం పాచికలు

### పారనట్లు ఒక వార పత్రిక వెల్లడి

ఢిల్లీలో ఆంధ్ర - తెలంగాణా నాయకుల విషయమై జరిగిన సంప్రతింపులు పూర్తిఅయి, ఒకఒంబడికమీద సంతకాలుగూడా జరిగా యట. ఆంధ్రరాష్ట్రం తరఫున ముఖ్యమంత్రి గోపాలరెడ్డిగారొక్కరు పాల్గొనగా, తెలంగాణా ప్రతినిధులుగా రంగారెడ్డి, చెన్నారెడ్డి, నరసింగరావుగారలు హాజరయ్యారు. ఎందువల్లనో హైదరాబాద్ ముఖ్యమంత్రి యీ ప్రస్తావన పెట్టుకున్నట్లులేదు.

తెలంగాణా అభివృద్ధి విషయమై ప్రత్యేకంగా పర్యవేక్షణజరిపే ప్రాంతీయ సంఘం ఏర్పాటు వుంటుందట. అవసరమనుకుంటే ఆతర్వాతగూడా పొడిగించుకోవచ్చు. తెలంగాణా అభివృద్ధికి సంబంధించి అది సూచనలు చేస్తుంది. వాటిని మంత్రివర్గం పరిశీలించి

ఆంధ్రభావతరంగాలు

★

మా రాజకీయ పరిశీలకుడు

ఆమోదించవలసి వుంటుంది. తగాదాలువస్తే, గవర్నరుతీర్పు తుదినిర్ణయం. ఈ ప్రాంతీయ సంఘానికి తెలంగాణాకు సంబంధించి వ్యవసాయము, విద్య, లఘు పరిశ్రమలు, మద్య నిషేధం, ప్లానింగు, ఆరోగ్యం, స్థానిక సంస్థలు మున్నగు విషయాలలో పూర్తి అధికారముంటుంది. వీటిమీద మంత్రివర్గానికి నామ కార్థపు పెత్తనమన్నమాట.

విశాలాంధ్ర మంత్రివర్గంలో ఆరుమంది ఆంధ్రప్రతినిధులుంటే, నలుగురు తెలంగాణా వారుంటారు. ముఖ్యమైన అయిదుశాఖలలో - హోం, ఆర్థిక, రివిన్యూ, ప్లానింగు, ఇండస్ట్రీస్ లలో - రెండుశాఖలు తెలంగాణా మంత్రుల కివ్వబడతవట. ఈ స్థగూడా కొంతకాలం అమలులోవుంటుంది. ఉద్యోగుల పంపిణీ కూడా జనాభా నిష్పత్తిప్రకారం జరుగుతుంది. అయితే ప్రస్తుతం తెలంగాణాలోవున్న వుద్యోగులను నిల్పివేయడమంటూ జరగదట.

ప్రస్తుతం హైదరాబాద్ రాష్ట్రంలో మొత్తం 1,02,500 మంది వుద్యోగులున్నారట. అందులో 2,500 మంది గెజిటెడ్ వుద్యోగులు. ఇందులో తెలంగాణాభాగానికి 60,000 మంది మామూలు వుద్యోగులు, 1500 గెజిటెడ్ ఆఫీసర్లువస్తారు. ఇక ఆంధ్రరాష్ట్రంలో ప్రస్తుతం 93,710 మంది వుద్యోగులున్నారు. అందులో 2,260 మంది గెజిటెడ్ వుద్యోగులు. ఈ రెండు ప్రాంతాలు ఏకమైనపుడు మొత్తం 1,54,210 మంది వుద్యోగులౌతారు. జనాభా 3 కోట్ల 22 లక్షలు. ఇందులో తెలంగాణా జనాభా 1 కోటి 13 లక్షలు. అంటే మొత్తంరాష్ట్రం జనాభాలో మూడవవంతు అన్నమాట. ఈ నిష్పత్తిలో వుద్యోగుల పంపిణీ జరిగితే తెలంగాణావారికి 51,403 మాత్రం రావలసి వుంటుంది. కాని వారు 61,500 వున్నారు. అంటే దాదాపు 10 వేలమంది ఎక్కువవున్నారన్నమాట. ఆంధ్ర - తెలంగాణా నాయకులమధ్య జరిగిన ఒడంబడికలో వున్నవుద్యోగులను తీసివేయగూడదనే నిబంధనవుంటే, యీ పదివేలమందిని విధిగా భరించవలసి వుంటుందన్నమాట!

★

—కొరడ 9వ పేజీ

## సోమశిల సంగతి ఏమిటి?

20 తేది పార్లమెంటులో ఒక సభ్యుని ప్రశ్నకు జవాబుగా, కేంద్ర నీటి వనరులు, విద్యుత్ శాఖ డిప్యూటీ మంత్రి జయసుఖలాల్ హాతీ, కేంద్ర వరద నివారణ బోర్డు వారు ఇటీవల ఆమోదించిన పథకాలను వివరించారు. పశ్చిమ బెంగాలు, బీహారు, ఉత్తరప్రదేశ్, ఆంధ్ర, ఢిల్లీ, త్రిపురా రాష్ట్రాలకు సంబంధించి ఆమోదింపబడిన వరద నివారణ పథకాలు, వాటికి కేటాయించిన మొత్తం అందులో వున్నది. ఆంధ్రకు సంబంధించి బుడమేరు రిజర్వాయరు, మల్లింపు కాలువ పేర్లు మాత్రం అందు పేర్కొనబడినవి. సోమశిల పేరు మాత్రం లేదు. ఇకముందు ఆమోదింపబడవలసిన స్కీము లేవైనా వున్నవో లేవో, అందులోనైన యీ ప్రాజెక్టు ప్రస్తావన వుంటుందో లేదో తెలియదు. ఆంధ్ర ప్రభుత్వం దీని విషయాన్ని వెంటనే స్పష్టంగా తేల్చడం అవసరం.

## గూడూరుతాలూకాలో 31 మంది గ్రామోద్యోగుల రాజీనామా

### తాసిల్దారు ప్రవర్తనపట్ల నిరసనగా

గూడూరు తాలూకా గ్రామోద్యోగుల సంఘాధ్యక్షుడు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారు యీ విధంగా వ్రాస్తున్నారు:-

"గూడూరు తాలూకా తాసిల్దారు శ్రీ కృష్ణమూర్తిగారు, కోట మునసబు కె. కృష్ణమూర్తి, గూడలి కరణం రమణయ్యను, చెందోడు కరణం కె. కోదండరామయ్యను నీచంగా దుర్భాషలాడినందుకు, తాలూకా గ్రామోద్యోగులకు అనేక విధముల బాధలు కల్గించినందుకు నిరసనగా, 24 తేది యీ క్రింది పదునాల్గుమంది గ్రామోద్యోగులు తమ రాజీనామాలను, తాసిల్దారుకు కోటక్యాంపులో అందజేసి, కాపీలను పైఅధికార్లకు పంపినారు.

"రాజీనామాలు యిచ్చినవారు:- కోట కృష్ణమూర్తి (కోట మునసబు), కె. జనార్దనయ్య (కోట కరణం), యం. సుబ్రహ్మణ్యం (కొత్తపాళెం కరణం), వేము. బా. రాఘవరెడ్డి (నెల్లూరుపల్లె మునసబు), ఓరుగంటి లక్ష్మీనారాయణ (నెల్లూరుపల్లె కరణం), మాలెపాటి వీరారెడ్డి (గూడలి మునసబు), వి. రమణయ్య (గూడలి కరణం), యం. దామోదరం (తొమ్మిళ్ళపూడి కరణం), కె. వీరాస్వామి, (రుద్రవరం కరణం), జి. బాలకృష్ణారెడ్డి (రుద్రవరం మునసబు), దండు వెంకటసుబ్బారెడ్డి (కడివేడు మునసబు), నరసయ్య (కడివేడు కరణం), కె. సుబ్రహ్మణ్యం (యిరగాటిపల్లె కరణం) కె. కోదండరామయ్య (చెందోడు కరణం).

"పైవారి చర్యకు సానుభూతి సూచకంగా, 25 తేది, మొలగనూరు మునసబు కె.వి.రమణారెడ్డి, కొత్తపాళెం మునసబు వేము బాలరామిరెడ్డి వగైరాలు 15మందిగూడా తమవుద్యోగాలకు రాజీనామాలిచ్చారు. ఇంకా చాలామంది రాజీనామాలు పెట్టే ప్రయత్నములో వున్నారు. ఈ విషయం బోర్డుసభ్యుడు వున్నికృష్ణకు, కలెక్టర్లకు టెలిగ్రాములద్వారా తెలియజేశారు. గూడూరు సబ్‌కలెక్టరువారికి వివరంగా తెల్పబడింది.

"2-8-56 తేది మధ్యాహ్నం 12 గంటలకు గూడూరు యస్. ఆర్. ఏ. టాకీసులో జరిగే గ్రామోద్యోగుల మహాసభలో యీ విషయం చర్చింపబడును.

"జిల్లా కలెక్టరుగారు తక్షణం విచారణ జరిపి న్యాయం కల్గించెదరుగాకయని కోరుచున్నాను"

# సహకార వ్యవసాయం రైతుల్ని కూలీలజేస్తుంది

## వ్యవసాయరంగంలో అశాంతిని రేకెత్తించవద్దని ఆచార్య రంగా హెచ్చరిక

స్వంతసేద్యం దోపిడి రహితమైనది– అందులో స్వయంకృషి వ్యవసాయ అభివృద్ధిసాధ్యం - ప్రభుత్వ బాధ్యతలు తక్కువ-సోషలిస్టు సమాజ నిర్మాణం సులభతరంకాగలదు; కాగా సహకారవ్యవసాయంలో రైతులకు పనియందాసక్తి, ఆత్మ విశ్వాసం నశిస్తాయి - వ్యక్తులలో క్రమశిక్షణలోపం, సహాయ నిరాకరణ, పని విధ్వంసనం - నిర్వాహకుల నియంతృత్వము, అవినీతి, అసమర్థత యిందులోని గడ్డు సమస్యలు—-

సహకార వ్యవసాయ పద్ధతిని సర్వత్రా ప్రవేశపెట్టాలని నేషనల్ ప్లానింగ్ కమిషన్ కొన్ని ప్రతిపాదనలను చేసియున్నది. స్వాతంత్ర్యంలో విజయవంతంగా కొనసాగుతున్న వ్యవసాయ విధానాలను కాదని, పై విధానాన్ని అమలు జరుపుటకు ప్లానింగ్ కమిషన్ పడుతున్న తాపత్రయం నాకు భయాందోళన కలిగిస్తున్నది. మానవ జీవితంలో సహకార జీవనమార్గం అత్యుత్తమమైందని నేనూ అంగీకరిస్తున్నాను.

**ఆచార్య రంగా**

### స్వంతసేద్యం విశిష్టత

కాని దోపిడికి అవకాశంలేని వ్యవసాయార్థిక వ్యవస్థను, వ్యవసాయవృత్తిని, స్వంత సేద్యంలో వ్యవసాయ వుత్పత్తి విధానాలను, అందలి సాంఘికవిలువలను నేషనల్ ప్లానింగ్ కమిషన్ సమగ్రంగా పరిశీలించలేదనే నా అనుమానం. స్వంతసేద్యానికి సంబంధించిన వ్యవసాయార్థిక విధానంలో, వ్యవసాయ కూలీలు దోపిడీకి గురికావవసరంలేదు. అట్టి వ్యవసాయోత్పత్తి విషయంలో సమాజం, ప్రభుత్వం ఆందోళన చెందనక్కరలేదు. వ్యవసాయరంగంలో ఉద్యోగ భద్రత, సాంఘిక సామ్యం కల్పించుటకు ప్రభుత్వం, సమాజం తమ బాధ్యతలగురించి విచారింప బనిలేదు. కావున స్వంతకమతాలు కలిగిన రైతులుగాని కౌలుదార్లుగాని సమాజంలో వుత్పత్తికి సంబంధించి, ప్రభుత్వ బాధ్యతలకు, కార్యకలాపాలకు పరిపూర్ణత్వం కలిగిస్తున్న అభివృద్ధికర ప్రధాన పాత్రను నిర్వహిస్తున్నారని సమాజం గుర్తించడం ఎంతేని అవసరం.

### పార్లమెంటు బాధ్యత

కాగా లక్షలాదిగావున్న భూస్వామ్య హక్కులున్న రైతులు, కౌలుదారుల ప్రయోజనాలను రక్షించి ప్రోత్సహించడం పార్లమెంటు బాధ్యతయైవుంది. అట్లాగాకుండా, వారి ఉద్యోగ కల్పనకు, సాంఘికభద్రతకు ప్రత్యామ్నాయంగా నష్టపరిహారం కల్పించే ముందు, రైతుల ప్రస్తుతహక్కులను, అవకాశాలను తారుమారుచేయడం న్యాయంకాదని కూడా పార్లమెంటు గుర్తించాలి. అంటే పారిశ్రామిక, వాణిజ్య, వ్యవసాయ – పారిశ్రామిక రంగాగాలలో ఎక్కువగా ఉద్యోగ కల్పన పెంచినకొలదీ, కనిష్ట ప్రమాణానికి లోపు భూవసతి కలిగిన రైతులందరూ తమ భూములపైగల హక్కులను, ఆర్థిక స్వయం పోషకత్వ అవకాశమును వదలుకొని, సహకార వ్యవసాయ సంస్థలలో చేరుటకు ప్రోత్సహింప బడెదరన్న మాట. అంతేగాకుండా, కనిష్ట భూవసతులు కలిగినట్టి, తమ కుటుంబంలోని పక్ష్యాల క్రమతోటే సేద్యం చేసుకో గలిగిన, దోపిడీలేకుండా వ్యవసాయపు పనులలో యితర రైతులసహాయం కోరేటటువంటి, బహుళార్థసాధక, లేక మేలిరకం వ్యవసాయ సహకారసంస్థలలో, పైనందిన వృత్తి వుద్యోగ విషయాలలో మినహా – మిగిలిన పర్యవేక్షణ కార్యాలయాలను చేసేటటువంటి వారి వందరిని, అభ్యుదయ ఉత్పత్తిదారులుగా, సమాజాభ్యుదయ శక్తులుగా లెక్కింపవలసి యుంది. అట్లా బంధుకోట్లా, మిత్రులుగా కలసి మెలసియుంటున్న రైతులు సమైక్యతతో సహకార పద్ధతులలో తమ వ్యవసాయ వ్యాసంగాలను నిర్వహించుకొనుటద్వారా ఒక్కొక్క సహకార కుటుంబసంస్థగా యేర్పడినప్పుడు అట్టి సంస్థలుగూడా సాధారణ సహకార సంఘాలకుగల సౌకర్యాలు ప్రోత్సాహం పొందగలిగే అర్హత గలిగి యుండాలె. కాబట్టి రైతాంగానికి సంబంధించిన పథకాల రచనలో నేషనల్ ప్లానింగ్ కమిషన్ తన వైఖరులను పునర్విమర్శ చేసికొని, సాంఘిక ప్రమాణాలను అమలు పరచడంలో ప్లానింగ్ కమిషన్‌ను పార్లమెంటు అంగీకరింప జేయగలదని విశ్వసిస్తున్నాను. వంశ పారంపర్యంగావస్తున్న మన సమష్టి కుటుంబ వ్యవసాయార్థిక విధానం క్రమేపీ క్షీణించి పోకుండా చర్యగైకొనుటద్వారా, సహకార సంస్థలకంటే సహజమైన ఆర్థికంగా క్షేమైన సజాతీయంగా సాంఘికంగా ఐక్యమై కట్టు

# స్వంతసేద్యం పురోగామి వ్యవస్థ


బాట్లుగల సమష్టికుటుంబ సహకార ఆర్థిక కృషిద్వారా సహకార వ్యవసాయ విధానాలను అమలు జరుపుకోవలసి వుందికాబట్టి సమష్టి కుటుంబ విచ్ఛిత్తిని అరికట్టుటకు పార్లమెంటు తగినచర్యలు తీసుకొనే అత్యవసర సమయం ఆసన్నమైంది.

### సహకార వ్యవసాయ విధానంలోని గడ్డుసమస్యలు

సహకార వ్యవసాయవిధాన మొక్కటే అభ్యుదయకరమైనదనీ, సోషలిస్టు సామాజిక వ్యవస్థలో భూమిని జీవితవిధానంగా, జీవన మార్గంగా వినియోగించుకొనే సరైనమార్గమని భావించడం కేవలం పొరపాటు కాగలదు. అభ్యుదయకరమైన మార్గాలలో భూమిని వినియోగ పెట్టుకొనేందుకు సహకార విధానం గూడా ఒకటని అంగీకరించక తప్పదు. అట్లే ఎట్టిదోపిడీలేకుండా స్వంతసేద్యం కొనసాగించడం గూడ అభ్యుదయకరమైన వ్యవస్థయని నదిగూడా తప్పక అంగీకరించవలసియుంది. సహకార వ్యవసాయవిధానంలో, కష్టించక చేసుకుండా పనిచేయించే యజమానులు, బాధ్యత, నిర్వాహకులు పక్ష్యాల మధ్య సంబంధాలు, ఆ సంఘంలోని పాలకవర్గ నియంతృత్వం, వ్యక్తులలో క్రమశిక్షణ లోపము, సహాయనిరాకరణ, పని విధ్వంసనము, నిర్వాహకుల అవినీతి, అసమర్థత, నిర్వహణలో అధిక వ్యయప్రయాసలవంటి నిత్యం అపరిష్కృతంగా మిగిలిపోయే గడ్డుసమస్యలున్నాయనే విషయం విస్మరించరాదు. కాగా స్వంత వ్యవసాయపద్ధతిలో యీ దుర్గుణాలు లేవు. వేతనాలుపొందే కూలీలకు, ఉద్యోగులకు న్యాయంగా చట్టరీత్యా సమకూర్చవలసిన హక్కులతోకూడిన సాంఘిక భద్రతలను, భూకామందులకు ప్రభుత్వం కలిగించ నవసరంలేదు.

నేషనల్ ప్లానింగ్ కమిషన్ చేసినట్లు, యీ విషయాన్ని అంత తేలికగా త్రోసి వేయలేము. అత్యధిక సంఖ్యాక ప్రజలు స్వంత వ్యవసాయ కమతాలమీద జీవనభృతిని పొందకలిగేందుకు, స్వంత పొలంలో స్వంత వ్యవసాయ పరికరాలతో తమకున్న అవకాశాలద్వారా స్వయంకృషితో అభివృద్ధిని సాధించుటకు, సోషలిస్టు సమాజ వ్యవస్థ


—తరువాయి 10వ పేజీలో



ద్వితీయ పంచవర్ష ప్రణాళికక్రింద అటవీ, వృక్షసంపద పెంపొందింపుటకు రు. 24 కోట్లు వ్యయం చేయ బోతున్నారు. 6లక్షల ఎకరాలలో అటవీ సంపద పెంపొందించుట, 3లక్షల ఎకరాల్లపాంతంలో కొత్త చెట్లను నాటు కార్యక్రమం కొనసాగుతుంది. ఇరుప్రక్కల వృక్షముల వరుసతో అలరారుచున్న మైసూరు రాజమార్గమును యీచిత్రంలో చూడవచ్చు.

సౌందర్యోపాసకులకు నూతన కానుక!

## అశోకా రాయల్ టాల్కం పౌడరు డీలక్సు




నూతనంగాతయారైన ఈ పౌడర్—మేలురకం వస్తువులతో నిపుణులవల్ల తయారైనది. రోజంతా నూతనోత్సాహంగా, హాయిగా, చల్లగా, రాజాపరిమళముతో ఉండడానికి మీకు సహాయపడుతుంది. నేడే ఉపయోగింపుడు.

అందమైన 2 సైజుల డబ్బాలలో దొరకును. వెంటనే మీ డీలరును విచారింపుడు.

విజయా కెమికల్సు - మద్రాసు-7.

# నెల్లూరు వర్తమానాలు

## సానుభూతి

[illegible]

ఇంజనీరు కె. లక్ష్మారెడ్డి



[illegible]

## గూడూరులో భార్యను భర్త హత్యచేసిన సంఘటన

[illegible]

## వైస్‌ఛైర్మన్ ఎన్నిక

[illegible]

## పంచాయితీబోర్డులు

[illegible]

## జన్నవాడ ధర్మకర్తృత్వం

[illegible]

## దిన్నర్లు..టిపార్టీలు

[illegible]



వెంకటాచలం సమాజాభివృద్ధి కేంద్రంవారు వెంకటాచలంలో ఏర్పాటుజేసిన వ్యవసాయ, తదితర ప్రదర్శనాన్ని కలెక్టరు శ్రీ మొహిబుల్లాగారు తిలకిస్తున్నారు.

మంచిప్రశ్నే. ఇదివరకు జన్నవాడ కామాక్షితాయి భూములను పట్టాకు పొందినవారు అంతా టెక్నికల్‌గా లక్ష్మారెడ్డిగారికి సంబంధించని విషయం. దానికి సంబంధించిన నిందలు లక్ష్మారెడ్డిగారిమీద మోపడంకూడా సబబుకాదు.

లక్ష్మారెడ్డిగారి కుటుంబం బంగారు శిఖరాలు చేయించింది, [illegible] అమ్మవారికి సమర్పించింది, యింకా ఎన్నో సత్కార్యాలు చేసింది, చేస్తున్నది, చేయబోతుంది. ఆనాటిస్థితివేరు, యీనాటిస్థితివేరు. కాలంమారింది. లక్ష్మారెడ్డిగారి కుటుంబంఅంతా ఆ హక్కును కామాక్షిదేవి ఉపాసకులైన యీనాటి కాలంలో ధర్మకర్తృత్వం లక్ష్మారెడ్డిగారికి [illegible]. బలరామరెడ్డిగారికి యీ వృద్ధాప్యంలో యిన్ని [illegible] చేయడానికి ఓపిక మాత్రం ఎక్కడున్నదండీ?

## రాజకీయ బాధితుల భూములకు వెంటనే పట్టాలిస్తారట

### ధరల నిర్ణయాన్ని ఆమోదించే షరత్తులో

రాజకీయ బాధితులకు మంది భూములన్నీ ఉచితంగా యిచ్చివేయడం జరిగింది.

ఇప్పటుంటే భూములన్నీ ఆదామరకంగాను, తినుకొనేవారు కూడా నేరులేనివారుగాను వీర్పడ్డారు. వీరికి భూములివ్వడంలో ఏదో ధర నిర్ణయిస్తామన్నారు. ఆ ధర ఎంత అని నిర్ణయించడానికి కొంతకాలం పడుతుంది. మన నెల్లూరుజిల్లాకలెక్టరు సంశయ విచ్ఛేదనకు కోసకు వ్రాసియున్నారట. అప్పుడు రాజకీయబాధితులు వ్యవసాయ కాలం దాటిపోతున్నదని, ముమ్మందు నిర్ణయించేరెట్లకు మేము ఒప్పుకుంటాము గనుక ఆ షరత్తులో పట్టాలివ్వమని కోరారు.

కలెక్టరుగారు సాధకబాధకాలు ఆలోచించి ఆ విధంగా షరత్తుతో పట్టాలివ్వటానికి నిర్ణయించుకొని అందరు తాసిల్దార్లకు ఉత్తర్వులు పంపిస్తున్నారని తెలుస్తున్నది. కలెక్టరుగారు యింతమాత్రము దయతలచినందుకు సంతోషం.

[illegible]

## ప్రపంచ ఆరోగ్యదినం

[illegible]

## భూదానసభ

[illegible]

## వవ్వేరు మహిళా పంచాయితీకి గవర్నరు అభినందనాలు

[illegible]

## అండగుండాలకు శ్రీ ప్రెసిడెంటు

[illegible]

## పారిశ్రామికవిద్యాలయంలో తిలక్‌జయంతి

[illegible]

## రైల్లుక్రింద మరణం

[illegible]

## జిల్లాస్పోర్ట్స్ అసోసియేషన్ సమావేశం

[illegible]

## నీటిసుట్టం

[illegible]

## చిరుతపులితో 4 గురు యువకులు హోరాహోరి పోరాడి చంపిన కథ

గూడూరుకు దక్షిణంగా పెదపరియ, రాజుపాళెం, వెల్లమానిచేను మధ్య 23 తేదీ రాత్రి ఒక గొర్రెల మందలో చిరుతపులి దూరబడి ఒక గొర్రెను ఎత్తుకొనిపోయి తినివేసింది. ఆ విషయం చుట్టుప్రక్కల రైతులను ఆవేశపరచింది.

24 తేది ఉదయమున్నంది కొందరు యువకులు అడవిలో చిరుతపులి సంహారానికి బయలుదేరారు. ఆ దినం సాయంత్రం 3 గంటలకు దట్టమైన చెట్లల్లో నిద్రపోతుండిన చిరుతపులిని దేవరాజు వరదరాజు అనే 19 సం॥ యువకుడు చూచాడు. కూడా వుండిన యలమరాజు సుబ్బరామరాజు, కొండూరు నారాయణరాజు, ఖామన్‌గారలు మూట్లాడుకొని, తమవద్ద వుండిన కర్రలతోనే మోది చంపాలని చిరుతపులిమీదకు ఒక్కుమ్మడిని దూకారు. రెండు గంటలసేపు నిర్విరామంగా ఘోర యుద్ధం జరిగింది. అది ఎంత క్రూరంగా పోట్లాడుతుండినా, భయపడకుండా, మాతలకు వెనుదీయకుండా కర్రలతో మోదుతూనే వచ్చారు. చిరుతపులి వీరిపై తిరగబడి పంజాతో కొట్టుచూ గాయపరచి, చివరకు చచ్చిపోయింది.

వరదరాజుకు వీపుపైన తొడపైన దెబ్బలు తగిలినవి. ఖామన్‌కు తల భుజాలమీద గాయాలు తగిలినవి. యలమరాజు సుబ్బరామరాజుకు మాత్రం ముఖమూ, కుడికన్ను, ఎడమకాలు, వీపు, భుజాలమీద ఎక్కువ గాయాలైనవి. కుడిచేతిలోని రెండు వ్రేళ్ళను చిరుతపులి తినివేసింది. కొండూరు నారాయణరాజుకుమాత్రం కొద్ది దెబ్బలు తగిలినవి. వీరు చిరుతపులితో పోట్లాడిన వీరగాథ అతిసాహసోపేతమైనది.

ఈ వార్త తెలియగానే పెదపరియ, రాజుపాళెం గ్రామమునసబు జి. సుబ్బరామరెడ్డిగారు ఆ ప్రదేశానికి వెళ్ళి యీ గాయపడ్డ నలుగురిని రాత్రికి రాత్రి గూడూరు ఆసుపత్రికి చేర్చారు. డాక్టర్ రామచంద్రరావుగారు అప్పటికప్పుడే అత్యంత శ్రద్ధాసక్తులతో వీరందరికి ప్రథమ చికిత్స చేశారు. అపాయస్థితిలోనుండిన సుబ్బరామరాజుగారికి చేసిన చికిత్స అపారమైనది. ఆయన ప్రత్యేక శ్రద్ధవల్ల వీరికి కొంత నెమ్మదిగావున్నది.

చిరుతపులి పొడవు 9 అడుగులు. ఈ చర్మాన్ని వలిచి, ప్రత్యేక శ్రద్ధతో చికిత్సచేసిన డాక్టరుగారికి స్మృతిచిహ్నంగా బహూకరించారు.

### చెరువుల నీటిమట్టం

| | | |
|---|---|---|
| [illegible] | 10.4 | అడుగులు |
| [illegible] | 14.2 | ,, |
| [illegible] | 6.4 | ,, |

### బజారు ధరలు

| | | |
|---|---|---|
| [illegible] | పు 1.కి | 200-0-0 |
| జి. బి. సి. 24 | ,, | 310-0-0 |
| శెనగ | ,, | 265-0-0 |
| రాగులు | ,, | 270-0-0 |
| [illegible] | ,, | 300-0-0 |

## శ్రీకిల్లి అప్పలనాయుడుగారి అకాల మరణం

[illegible]

కావలి డి॥ ము॥ కోర్టులో
O. S. 33 of 53 E. P. 38 of 56.
[illegible]

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో
S. C. S. No. 264 of 1956.
[illegible]

పెండ్లిండ్లకు, పత్నీ......
...... పెద్ద యెత్తున దిగుమతి
[illegible]
...... లక్ష్మీ స్టోర్సు ......
చిన్నబజారు నెల్లూరు

